


# ఎంపీ రఘునన్నపైనే కొండంత ఆశ!

## మెదక్-మిర్జాపల్లి రైల్వే లింక్‌కు మోక్షం కలిగేనా ?

- జిల్లా ప్రజల ఆశలు చిగురించేనా ?
- లింకు ఏర్పడితే పెరగనున్న రైలు కూతలు
- చేగుంట రైల్వే వంతెనకు నిధులు వచ్చేనా ?
- కేంద్ర బడ్జెట్‌లో కేటా యింపులు జరిగేనా ?
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భారీ ప్రతిపాదనలు

(**ప్రత్యేక ప్రతినిధి -సిరిన్యూస్**) మెదక్‌మిర్జాపల్లి రైల్వే లింక్ లైన్ ఇప్పుడు జిల్లా ప్రజల అందరినోటా వినిపిస్తున్న మాట. మెదక్ జిల్లా కేంద్రంతో పాటు జిల్లా అభివృద్ధి జరగాలంటే రైల్వే రవాణా అతి ముఖ్యమైంది. ఈ నేపథ్యంలోనే గతంలో వెనుకబడిన మెదక్ ప్రాంతంలో రైలు కూత వినిపించాలని దశాబ్దాలుగా ఉద్యమాలు జరిగాయి. నాలుగు దశాబ్దాల క్రితం రైల్వే లైన్ మంజూరుకు వాగ్దానాలు చేసినా అమలు కాలేదు. దీంతో 2003లో రైల్వే సాధన సమితి ఏర్పాటు చేసి సీనియర్ సిటిజన్స్, మేధావులను సాధన సమితి నాయకులు సుభాష్‌గౌడ్, ఎంఎల్ఎన్.రెడ్డి ఉద్య మానికి పునాది వేశారు. దశాబ్దాలుగా ఎన్నో ఉద్యమాలు, నిరా హార దీక్షలు చేపట్టిన తర్వాత 2008 లో రాష్ట్ర ప్రభుత్వం తరపున అక్కన్నపేట-మెదక్ రైల్వే ప్రత్తిపాదనలు పెట్టాలని అప్పటి మెదక్ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి ముఖ్యమంత్రి వైఎస్ఆర్‌ను రైల్వే సాధన సమితి సభ్యులు కలిసేలా చేశారు. ఆయన స్పందించి మెదక్ రైల్వే కు అయ్యే ఖర్చులో 50 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుం దని కేంద్రానికి లేఖ పంపడం జరిగింది. ఎట్టకేలకు అప్పటి ఎంపీ విజయశాంతి నేతృత్వంలో 2014 జనవరి 19న మెదక్-అక్కన్నపేట రైల్వే లైన్‌కు శంకుస్థాపన చేయించారు. తదనంతరం కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చాక నిధులను కేటాయించగా, భూ సేకరణలో ఎన్నో ఇబంధులు ఎదురైనప్పటికీ అప్పటి ఎమ్మెల్యే పద్మ దేవందర్ రెడ్డి, అప్పటి ఆర్డీవో, ప్రస్తుత అదనపు కలెక్టర్ నగేష్ కృషి చాలా ఉంది. ఎట్టకేలకు మోడీ ప్రభుత్వం ఆధ్వర్యంలో 2022 సెప్టెంబర్ లో రైల్వేలైన్ పూర్తి చేయించారు.

## ఉమ్మడి జిల్లాలో ఇలా..

ఉమ్మడి జిల్లాలోని సంగారెడ్డి జిల్లాలో సైతం రైల్వే ప్రతిపాదనలు భారీగానే ఉన్నాయి. జహీరాబాద్ ఎంపీ సురేశ్ షెట్కార్ వట్టినాగులపల్లి ( పఠాన్ చెరువు ) -బోధన్ వయా సంగారెడ్డి, జోగిపేట, నారాయణఖేడ్, పిట్లం, బాన్సువాడ రైల్వే లైన్ కోసం కోసం ప్రతిపాదనలు పెట్టారు. అలాగే బీదర్-నారా యణఖేడ్ రైల్వే లైన్ కోసం జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీపా టిల్ గతంలో ప్రతిపాదించి సర్వే కోసం కూడా బడ్జెట్ లో పెట్టించారు. ప్రస్తుత ఎంపీ సురేష్ శెట్కార్ కూడా బోధన్ -సంగారెడ్డి, పఠాన్ చెరువు కోసం అలాగే బీధర్-నారాయణఖేడ్ కోసం ప్రయత్నం చేస్తున్నట్టు తెలుస్తుంది. అలాగే మియాపూర్-సంగారెడ్డి మెట్రో కోసం మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తో పాటు బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి చాలా ఉద్యమాలు, ప్రతిపాదనలు అందించారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు గెలిచిన వెంటనే మెట్రో అధికారులను, కేంద్ర ప్రభుత్వంకు మియాపూర్ -సంగారెడ్డి వకు మెట్రో ప్రతిపాదనలు సమర్పించారు. అందులో భాగంగా మియాపూర్-పఠాన్ చేరువు వరకు మెట్రో పొడిగిస్తు న్నట్టు రాష్ట్ర ప్రభుత్వం, మెట్రో అధికారులు ప్రకటించారు. త్వరలోనే టెండర్లు పిలవాల్సి ఉంది, సర్వే పూర్తి అయినట్టు తె లుస్తోంది. ఇలావుండగా మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు కృషితో సిద్దిపేట జిల్లాలో గజ్వేల్ -కొండకండ్ల, కొండకండ్ల-దుద్దేడా, దుద్దేడా-(రంగాధాన్‌పల్లి) సిద్దిపేట రైల్వే సాధించారు. 2022 బడ్జెట్ లో సిద్దిపేట-సిరిసిల్ల రైల్వే ప్రత్తిపా దనలు కూడా రాష్ట్ర ప్రభుత్వం నుండి పంపించారు. మనోహర బాద్ -కరీంనగర్ కొత్తపల్లి వయా గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్ల, వేములవాడలో భాగంగా పనులు జరుగుతున్నాయి.

## మెదక్-మిర్జాపల్లి లింక్‌తో ఉపయోగం

మెదక్ జిల్లాకు రైలు కూత వినిపించినప్పటికీ అది నామమాత్రంగానే ఉపయోగంగా ఉంది. కేవలం మెదక్-కాచిగూడ వెళ్ళేందుకు మాత్రమే సదుపాయం ఉంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని మెదక్ ఎంపీగా రఘునందన్‌రావు గెలుపొందిన తర్వాత తొలి పార్లమెంట్ సమావేశంలో కొత్త రైల్వే లైన్లు, రైల్వే వంతెనపై మాట్లాడటం జరిగింది, (వట్టినాగుల పల్లి ) పఠాన్ చెరువు-మెదక్ వయా సంగారెడ్డి, జోగిపేట, రంగంపేట్, ఏడుపాయల రైల్వే లైన్, అలాగే మెదక్-సిద్దిపేట వయా రామాయంపేట దుబ్బాక రైల్వే లైన్, మెదక్-చేగుంట రోడ్డు మార్గం లో చేగుంట వద్ద రైల్వే వంతెన ప్రస్థావించారు. కానీ మెదక్ ప్రజలు మెదక్-మీర్జాపల్లి లింక్ లైన్ కోరుకుంటున్నారు, మెదక్-మీర్జాపల్లి వస్తే మెదక్ మీదుగా సికింద్రాబాద్, కాచిగూడ-నిజామాబాద్, నాందేడ్ రైళ్లు నడుస్తాయని అలాగే మెదక్ టెర్మినల్ కు అవకాశం ఉంటుందని ఆశిస్తున్నారు. ఫిబ్రవరి ఒకటో తేదీన జరిగే కేంద్ర బడ్జెట్‌లో కొత్త ప్రతిపాదనలపై గ్రీన్ సిగ్నల్ వస్తుందా అనేది వేచి చూడాల్సిందే.

## ఎంపీ రఘునందన్‌పైనే ఆశలు

**రానున్న కేంద్ర బడ్జెట్‌లో మెదక్‌మిర్జాపల్లి లింక్ లైన్‌తో పాటు చేగుంట వద్ద రైల్వే వంతెన ఏర్పాటుకు నిధులు కేటాయించేలా మెదక్ ఎంపీ రఘునందన్‌రావు కృషి చేస్తారని జిల్లా ప్రజలు ఆశిస్తున్నారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో కొత్త ప్రతిపాదనలు చేసినప్పటికీ ప్రధానంగా మెదక్ - మిర్జాపల్లి లింక్ లైన్‌పై ప్రత్యేక దృష్టి కేటాయించి సర్వే పనులు పూర్తి చేసి నిధులు కేటాయించేలా పాటుపడాలని కోరుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో సైతం ఈ ప్రతిపాదనపై ఎన్నికల హామీనిచ్చారు. అభివృద్ధిని కోరుకునే ఎంపీ రఘు నందన్‌రావు మెదక్‌కు లింక్ లైన్ మంజూరయ్యేలా కృషి చేయాలని కోరుతున్నారు.**

